ఓటరు సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ఓటు నమోదుపై అవగాహన కల్పించాలి
- కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్

మల్లాపూర్: సాతారంలో బీఎల్వోలకు సూచనలు చేస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

మల్లాపూర్, ఆగస్టు 29: గ్రామాల్లో ఓటరు సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో ఆనంద్‌కుమార్ బీఎల్వోలను ఆదేశించారు. మండలంలోని సాతారం గ్రామంలో చేపట్టిన ఓటరు సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదుపై అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఆర్ఐ సురేశ్‌కుమార్, బీఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలు సిద్ధం చేయాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 29: వార్డుల వారీగా ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని ఆర్డీవో ఆనంద్‌కుమార్ సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వార్డుల వారీగా ఓటరు జాబితాలను నమోదు చేస్తున్న తీరును గురువారం ఆయన పరిశీలించారు. ఈ మేరకు కోరుట్ల మండలంలో మొత్తం 30,736 మంది ఉండగా పురుషులు 14,513, మహిళలు 16,263 మంది ప్రస్తుతం ఉన్నారు. కొత్త ఓటర్ల వివరాల నమోదు, మరణించిన వారి పేర్లు తొలగింపు, మార్పులు, చేర్పులు చేస్తూ వార్డుల వారీగా జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లో డోర్ టూ డోర్ సర్వే చేసిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్, వివిధ శాఖల అధికారులు

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

జగిత్యాల, ఆగస్టు 29: పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గురువారం ఆయన రాష్ట్రంలోని కలెక్టర్లతో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, ప్రతి 50 మందికొక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలన్నారు. సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, 21న వార్డుల వారీగా తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బీ సత్యప్రసాద్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండేలా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రఘువరన్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్ శ్రీనివాస్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

టీఎల్ఎం కిట్ల పంపిణీ

దివ్యాంగ విద్యార్థికి టీఎల్ఎం కిట్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

జగిత్యాల, ఆగస్టు 29: జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో ఎన్ఐఈపీఐడీ (సికింద్రాబాద్) ఆధ్వర్యంలో జిల్లాలోని మేధో దివ్యాంగ విద్యార్థులకు టీఎల్ఎం కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో గాయత్రి, ఎన్ఐఈపీఐడీ కో-ఆర్డినేటర్ ఎస్ లకన్‌బాబు, జిల్లా సహిత విద్యా కో-ఆర్డినేటర్ మహేశ్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల, ఆగస్టు 29: జిల్లా కేంద్రానికి చెందిన పురోహితుడు రుద్రంగి నర్సయ్యశర్మ మృతిచెందారు. నర్సయ్యశర్మ పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్-రాధిక దంపతులు సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

జగిత్యాల రూరల్, ఆగస్టు 29: మండలంలోని చలిగల్ గ్రామానికి చెందిన అబ్బూరి వెంకటరాజమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజన్న, నలువాల తిరుపతి, పూదరి శ్రీనివాస్, మహేశ్, గంగారెడ్డి, వెంకటేశ్, తదితరులున్నారు.

రాయికల్, ఆగస్టు 29: రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన గాయత్రి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముకీద్, ప్రవీణ్, నరేశ్, అమాన్, రఘు, తదితరులున్నారు.

సహస్ర లింగాల ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్, ఆగస్టు 29: పొలాస గ్రామంలోని సహస్ర లింగాల ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి సందర్భంగా మహాశివుడికి పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు నలువాల గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మెట్‌పల్లి రూరల్: ప్రయోగిల్లులో జ్ఞాపికలతో తెలుగు ఉపాధ్యాయులు

జగిత్యాల, ఆగస్టు 29: తెలుగు భాషలోని మాధుర్యం మరో భాషలో ఉండదని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. ప్రస్తుత సమాజంలో తెలుగు భాషకు ఆదరణ తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సంగీతారాణి, అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ వరప్రసాద్, రామచంద్రం, సుజాత, నీరజ, జమున, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాయికల్, ఆగస్టు 29: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పూలమాల వేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 29: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 29: వెల్లుల్ల గ్రామంలోని 'ప్రయోగిల్లు'లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లుల్ల, బండలింగాపూర్, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్ జడ్పీహెచ్ఎస్‌లకు చెందిన తెలుగు భాషోపాధ్యాయులు సరస్వతి, భాగ్యలక్ష్మి, సుజాత, రమేశ్‌ను ప్రయోగిల్లుకు ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గ్రామస్తుడిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సారంగాపూర్, ఆగస్టు 29: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని పెంబట్ల, కోనాపూర్, పోచంపేట గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ ఆయా గ్రామాల్లో తిరిగి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దవాఖానలో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుంటున్న విప్ లక్ష్మణ్‌కుమార్

దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే

ధర్మపురి, ఆగస్టు 29: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం మండల నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని గదులను పరిశీలించి, మందుల వివరాలు, సమస్యల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దవాఖాన పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సరిపడా వైద్యులు, సిబ్బందిని ప్రభుత్వం నియమించేలా కృషి చేస్తామని చెప్పారు. మాతా శిశు దవాఖానను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుపై వర్క్‌షాపు

సారంగాపూర్, ఆగస్టు 29: బీర్‌పూర్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదుపై వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి, మాజీ జడ్పీటీసీ పాత పద్మ-రమేశ్, మాజీ సర్పంచ్ గుర్వకుర్తి శిల్ప, నాయకులు నర్సయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువును కాపాడాలి

ఇరిగేషన్ ఈఈకి వినతిపత్రం ఇస్తున్న వీడీసీ సభ్యులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 29: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లోని పెద్దచెరువును కాపాడాలని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం మెట్‌పల్లి ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రాజ్ మహ్మద్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు చెప్పాల రాజం, ఉపాధ్యక్షుడు అంగిరి గంగాధర్, ఖాదర్, మహేందర్, ముదాం శివయ్య, శంకర్, బొందకాడి రాజేందర్, జిల్లా నారాయణ, పోశయ్య, నరేందర్, బద్దం రాజరెడ్డి, అంజయ్య, గంగాధర్, నర్సయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు

జగిత్యాల, ఆగస్టు 29: జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్‌లో గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. సంఘం పట్టణాధ్యక్షుడు పూటూరి నవీన్, ప్రధాన కార్యదర్శి బొడ్ల రాజు, కోశాధికారి పెద్ది శ్రీనివాస్‌తో సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం తాజా మాజీ గౌరవాధ్యక్షుడు ఎరవెల్లి సురేశ్, తాజా మాజీ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు బట్టు సుధాకర్, ఎలిమెల్ల సత్తయ్య, చకినం కిషన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కొత్త మోహన్ పాల్గొన్నారు.

పరామర్శ

దేవయ్యను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మనోహర్‌రెడ్డి

మేడిపల్లి, ఆగస్టు 28: భీమారం మండలం దేశాయిపేటకు చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి తీవ్ర జ్వరంతో జగిత్యాలలోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. గురువారం వేములవాడ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గోవిందారం గ్రామానికి చెందిన పాత్రికేయుడు పుల్లూరి దేవయ్య తండ్రి రాజం, మోత్కురావుపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పోతర్ల శ్రీనివాస్ తల్లి లక్ష్మి మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, నాయకులు అంకం విజయసాగర్, ద్యావనపెల్లి అభిలాశ్, పోతు గణేశ్, రావు శ్రీనివాస్‌రావు, నెల్లుట్ల ప్రభాకర్, ఈరవేణి గంగాధర్, లింగాల తిరుమల్, తోట రవి, కుంట సురేశ్, లోలపు రెడ్డి, బైర బక్కన్న, బండారి మల్లేశం తదితరులున్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు సత్కారం

రాయికల్, ఆగస్టు 29: పట్టణంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, బత్తిని భూమయ్య, ఆకు రాజేందర్‌ను శాలువాలు, మెమెంటోతో సన్మానించారు. యువ క్రీడాకారులకు రెండు వాలీబాల్స్ అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ శేఖర్, సభ్యులు మ్యాకల రమేశ్, కడకుంట్ల నరేశ్, వాసం ప్రసాద్, దాసరి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రమేశ్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర్ శర్మ, గంగరాజం, లక్కడి రాజారెడ్డి, వాలీబాల్ క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే బీపీ, షుగర్ నియంత్రణ

గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ అర్చన

కథలాపూర్, ఆగస్టు 29: అవగాహనతోనే బీపీ, షుగర్ నియంత్రణలో ఉంటాయని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ అర్చన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మూడో వార్డులో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ అర్చన మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యకరమైన అలవాట్లు ఏర్పరచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సింధూజ, సూపర్‌వైజర్లు శ్యామ్, శ్రీధర్, సునీత, మమత, ఏఎన్ఎం శిరీష, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి రైతుల వివరాల సేకరణ

కథలాపూర్, ఆగస్టు 29: మండలంలో పంట రుణ మాఫీ కాని రైతుల వివరాలను శుక్రవారం నుంచి వ్యవసాయాధికారులు సేకరిస్తారని మండల నోడల్ అధికారి శేఖర్ తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా, రేషన్‌కార్డు జిరాక్స్ ప్రతులు, అఫిడవిట్‌ను ఏఈవోలకు అందజేయాలని సూచించారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

సారంగాపూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రెండో రోజూ మండల స్థాయి క్రీడా పోటీలు కొనసాగాయి. బాలురకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, తదితర పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. శుక్రవారం అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి భీమయ్య పేర్కొన్నారు.

మల్యాల, ఆగస్టు 29: తాటిపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీలు విశ్వప్రసాద్, అంజయ్య, బాబాలక్ష్మి, గంగసాగర్, శ్రీనివాస్, రమేశ్, శ్రీకాంత్, నవీన్, బాణేశ్, మహేశ్, సాయి పాల్గొన్నారు.

పెగడపల్లి, ఆగస్టు 29: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల పీడీ రమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం బాలికలకు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

పల్లె ప్రకృతి వనంలో బోర్ సౌకర్యం

పెగడపల్లి, ఆగస్టు 29: పెగడపల్లి మండలం నర్సింహునిపేటలోని పల్లె ప్రకృతి వనం వద్ద గురువారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సహకారంతో బోర్ వేయించినట్లు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంది మల్లారెడ్డి పేర్కొన్నారు. బోర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన విప్ లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండగట్టు, అంజయ్య, రాజు, రాములు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నాయకుల సమావేశం

కొడిమ్యాల, ఆగస్టు 29: మండలంలో సెప్టెంబర్ 2 నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

విద్యార్థులకు అభినందన

మల్యాల, ఆగస్టు 29: ప్రజ్ఞావికాస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మల్యాలలోని వాగ్దేవి పాఠశాల విద్యార్థిని పులి నక్షత్ర జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. అలాగే, పాఠశాల విద్యార్థులు బుర్ర వర్షిణి, సిద్దంకి అక్షయ చిత్రలేఖనం పోటీల్లో ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

కొడిమ్యాల, ఆగస్టు 29: మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడాకారులకు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సత్యానందం, జిల్లా నాయకుడు అడ్లగట్ట గంగాధర్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్, కృష్ణంరాజు, అనిల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

రాయికల్, ఆగస్టు 29: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వైద్యులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను గురువారం ఆయన సందర్శించారు. వార్డుల్లో రోగులతో మాట్లాడి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో నెలకొన్న సమస్యలను సిబ్బంది విన్నవించగా పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు గన్నె రాజిరెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సత్కారం

మేడిపల్లి, ఆగస్టు 29: కల్వకోట పంచాయతీ కార్యదర్శిగా పని చేసి బదిలీపై వెళ్లిన ప్రవీణ్‌కుమార్‌ను గురువారం మాజీ సర్పంచులు ఆదె హన్మక్క, ఆదె లక్ష్మీరాజం, ఉపసర్పంచ్ బన్నా రాజేందర్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కటుకం సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ గాజీపాషా, కారోబార్ మమత, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వే పరిశీలన

మల్యాల, ఆగస్టు 29: మండల కేంద్రంలో గురువారం బీఎల్వోలు చేపట్టిన ఓటరు సర్వేను తహసీల్దార్ మునీందర్, ఆర్ఐ తిరుపతి పరిశీలించారు. ఓటరు సర్వే పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

రక్తదానం

మేడిపల్లి, ఆగస్టు 29: మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో భీమారం మండల కేంద్రానికి చెందిన బోయిని గంగాధర్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. 'ఓ' పాజిటివ్ రక్తం (ప్లేట్‌లెట్స్) అవసరం కాగా, భీమారం మండల కేంద్రానికి చెందిన పల్లి అజయ్ గురువారం దవాఖానకు వెళ్లి రక్తదానం (ప్లేట్‌లెట్స్) చేసి ఆదుకున్నాడు. అజయ్‌ని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేశ్, డాక్టర్లు, గ్రామస్తులు అభినందించారు.

స్వగ్రామానికి గల్ఫ్ కార్మికుడి మృతదేహం

మారుతీనగర్, ఆగస్టు 29: మెట్‌పల్లి పట్టణంలోని 20వ వార్డు (రాంనగర్)లో నివాసం ఉంటున్న అల్లె రామస్వామి సౌదీ అరేబియాలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, మృతదేహాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకురాగా, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గల్ఫ్ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్, ప్రజాప్రతినిధులు కోరారు.

'విజయవంతం చేయాలి'

మారుతీనగర్, ఆగస్టు 29: సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే సమరసతా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ సమితి కన్వీనర్ బెజ్జారపు మురళి కోరారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని వీఆర్ఎం గార్డెన్‌లో నిర్వహించే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, రాష్ట్ర మహిళా కన్వీనర్ రుక్మిణి, అప్పాల ప్రసాద్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బెజ్జారపు మురళీ, తుక్కారాం, గంగాధర్, శ్రీనివాస్, దేవలింగం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం

మారుతీనగర్, ఆగస్టు 29: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జాతీయ స్థాయి క్రీడాకారులు గజ్జెల్లి హర్షిణి, దేవిశ్రీ ప్రసన్న, లక్ష్మీనర్సు, ఆల్‌రౌండర్ గంగాధర్‌ను మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, ప్రతినిధులు శంకర్ రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

కోరుట్ల రూరల్, ఆగస్టు 29: సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన ఉపాధ్యాయులు, పీఈటీలతో పోటీల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు వివరాలకు అశోక్, విజయ్ సెల్ నంబర్ 99487 65002, 99515 18737లో సంప్రదించాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిశోర్

జగిత్యాల రూరల్, ఆగస్టు 29: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా కిశోర్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా, గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.

ఇండ్లు కేటాయించాలని వినతి

మల్యాల, ఆగస్టు 29: మల్యాల మండలం నూకపల్లి రెవెన్యూ గ్రామ శివారులో జగిత్యాల అర్బన్ కాలనీకి గతంలో ప్రభుత్వం భూమి సేకరించి జీ+2 తరహాలో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. కాగా, అందులోంచి నూకపల్లిలో అర్హులైన 150 మందికి ఇండ్లు కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సత్యప్రసాద్‌కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముద్దం రమేశ్, మిలటరీ శ్రీనివాస్, కిశోర్, ముత్యాల నరసింహారెడ్డి, ఆగంతం వంశీ, శనిగరపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- లబ్ధిదారులకు చెక్కుల అందజేత

మల్యాల, ఆగస్టు 29: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలో 196 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, గురువారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకులు ఆదిరెడ్డి, ఆనందరెడ్డి, సతీశ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్, వంశీ, పోతాని రవి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★Paspunuri Hanmandlu, S/o. Paspunuri Bhoomaiah H.No. 2-4-11, Gambhiraopet proper & mandal Rajanna Sircilla my Name was changed as Pasupunuri Hanmandlu S/o Pasupunuri Bhumaiah.
NTK-325543

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189